తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యాపేట
యాద్రాద్రి భువనగిరి
శుక్రవారం 12 ఏప్రిల్ 2024
పేజీలు : 08



## భక్తిశ్రద్ధలతో ఘనంగా రంజాన్ వేడుకలు







## ఘనంగా జ్యోతిబాపూలే 198 వ జయంతి వేడుకలు

నల్గొండటౌన్, ఏప్రిల్ 11(జనంసాక్షి)
భారతదేశ మొట్టమొదటి మహాత్మా బిరుదాంకితులు సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిబాపులే 198వ జయంతి సందర్భంగా నల్లగొండ జిల్లా కేంద్రం గడియారం సెంటర్ లో వారికి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన తెలంగాణ రాష్ట్ర రోడ్డు,భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి. ఈ కార్యక్రమంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు గుమ్మల మోహన్ రెడ్డి,మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ తదితరులు పాల్గొన్నారు.

### అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే
## కఠిన చర్యలు తప్పవు

**గంజాయి, జూదం,పి.డి.యస్ రైస్,అక్రమ ఇసుక రవాణా లాంటి వాటిపై ప్రత్యేక దృష్టి, పటిష్ఠమైన చర్యలు జిల్లా ఎస్పీ చందనా దీప్తి**



నల్గొండటౌన్, ఏప్రిల్ 11 (జనంసాక్షి): జిల్లాలో అసాంఘిక కార్యకలాపాలు గంజాయి, జూదం, పి.డి.యస్ రైస్, అక్రమ ఇసుక రవాణా లాంటి వాటిపై ప్రత్యేక దృష్టి సారించి పటిష్టమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మాట్లడుతూ జిల్లాలో అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తున్న వారిపై ప్రత్యేకమైన పటిష్ఠ నిఘా పెడుతూ అక్రమ రవాణా గాంజా,ఇసుక, జూదం, పిడియస్ రైస్ లాంటి అక్రమ రవాణా కార్యకలాపాలకు పాల్పడుతున్న వారి పై కేసులు నమోదు చేస్తూ ఎప్పటికప్పుడు నిఘా పెడుతూ తగిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. జిల్లాలో ఇలాంటి నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇలాంటి నేరాలకు తరుచూ పాల్పడితే వారిపై పిడి యాక్ట్ ను నమోదు చేస్తామని హెచ్చరించారు.

## మాదిగల ఓట్లు అడిగే హక్కు కాంగ్రెస్ పార్టీకి లేదు - మంద కృష్ణ మాదిగ

**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):**
తెలంగాణలో ఎంపీ టికెట్ల కేటాయింపులో కాంగ్రెస్ పార్టీ మాదిగలను పూర్తిగా విస్మరించిందని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో మూడు ఎస్సీ పార్లమెంట్ స్థానాలుంటే మాదిగలకు ఒక్క స్థానంలోనూ అవకాశం కల్పించలేదన్నారు. 75 శాతం ఉన్న మాదిగలకు ఎంపీగా పోటీ చేసే అవకాశం ఇవ్వని కాంగ్రెస్‌కు తమ ఓట్లు అడిగే హక్కు లేదన్నారు. మూడు ఎంపీ స్థానాల్లో మాదిగలకు ఒక్కటి కూడా ఇవ్వని కాంగ్రెస్ పార్టీకి తప్పక ఎదురు దెబ్బ తగులుతుందన్నారు.రెండు ఎంపీ సీట్లు, కంటోన్మెంట్ స్థానం మాదిగలకే ఇవ్వాలని డిమాండ్ చేశారు.మాదిగల్లో తీవ్ర అసంతృప్తి నెలకొందని,రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మాదిగల ఐక్యతను చాటుతామని హెచ్చరించారు.ఈ సమావేశంలో ఎమ్మెస్పి జిల్లా అధ్యక్షులు యాతాకుల రాజయ్య, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు చింత వినయ్ బాబు, ఎమ్మెస్పి జాతీయ నాయకులు చింతలపాటి చిన్న శ్రీరాములు, ఎర్ర వీరాస్వామి, ముల్కపల్లి రవి, బోడ శ్రీరాములు, కనుకుంట్ల వెంకన్న, బొజ్జ సైదులు, బొడ్డు విజయ్, దైద వెంకన్న, దాసరి వెంకన్న, పుట్టల మల్లేష్, ములకలపల్లి మల్లేష్, బొజ్జ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



# జ్యోతిభాపూలే ఒక సంఘ సంస్కార్త పాలడుగు శ్రీనివాస్



నల్గొండ, ఏప్రిల్ 11(జనంసాక్షి): ఉస్మానియా విశ్వవిద్యాలయం జ్యోతిరావు పూలే, ఒక మార్గదర్శక సంఘ సంస్కర్త, ఆయన 198 వ జన్మదినోత్సవం సందర్భంగా ఆయనకు నివాళులు అర్పించిన విద్యార్థి నాయకులు.అనంతరం విద్యార్థి సంఘం అధ్యక్షుడు పాలడుగు శ్రీనివాస్ మాట్లాడుతూ సమానత్వం, న్యాయం కోసం పాటుపడే ప్రతి ఒక్కరికీ మహాత్మా పూలే జీవితం, కృషి నిరంతరం స్ఫూర్తిదాయకమని, కఠోరమైన కుల వ్యవస్థను ఎదిరించి మహిళలు, అట్టడుగు వర్గాల విద్యకు పెద్దపీట వేసి పునాది వేశారు. మరింత సమగ్ర సమాజం కోసం,బాలికలు మరియు అంటరానివారి కోసం పాఠశాలలను స్థాపించడం, ఆనాటి సామాజిక నిబంధనలను ధిక్కరించడం.సామాజిక వివక్షకు వ్యతిరేకంగా పోరాడేందుకు సత్యశోధక్ సమాజ్ (సత్య శోధనల సంఘం)ని స్థాపించారు.కుల వ్యవస్థను కూల్చివేయడానికి హేతుబద్ధత మరియు విమర్శనాత్మక ఆలోచనను సమర్థించడం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘం అధ్యక్షులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిబా పూలే 198వ జయంతి వేడుకలు



నల్గొండటౌన్, ఏప్రిల్ 11(జనంసాక్షి) మహాత్మా జ్యోతిబా పూలే జన్మదినాన్ని పురస్కరించుకొని గడియారం సెంటర్ లోని వారి విగ్రహానికి నల్లగొండ బిఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థికంచర్ల కృష్ణా రెడ్డి,నల్లగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి, అభిమన్యు శ్రీనివాస్, బోనగిరి దేవేందర్, మారగోని గణేశ్, రావుల శ్రీనివాస రెడ్డి,సంధినేని జనార్దన్ రావు,మెరుగు గోపి,గున్ రెడ్డి యుగంధర్ రెడ్డి, ఎంపీటీసీ ఉట్కూరు సందీప్ రెడ్డి బొజ్జ వెంకన్న, సత్తి, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ కార్యాలయంలో ఘనంగా మహాత్మా జ్యోతి రావు పూలే జయంతి వేడుకలు

నల్గొండటౌన్, ఏప్రిల్ 11(జనంసాక్షి): జిల్లా పరిషత్ కార్యాలయంలో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ప్రేమ్ కరణ్రెడ్డి ముఖ్యకార్యనిర్వాహనాధికారి జిల్లా పరిషత్ అధ్యక్షతన నిర్వహించనైనది .ఇట్టి కార్యక్రమమునకు కొప్పు రాంబాబు పం. మి. ఉ. సం. జిల్లా అధ్యక్షులు, కార్యాలయ పర్యవేక్షకులు మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం..

**- కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన ఎస్సై నాగబిక్షం..**



బూర్గంపహాడ్ ఏప్రిల్ 11 (జనంసాక్షి) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం గుమ్మూరు ఇసుక ర్యాంపు దగ్గరలో సారపాక ఐటీసీ నుండి వచ్చే వేస్ట్ వాటర్ పాయిలో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యమయింది. ఉదయం సుమారు ఉ. 11- 50 నిమిషాలకు వయస్సు సుమారు 35 నుండి 40 సంవత్సరాలు గల గుర్తుతెలియని మగ వ్యక్తి శవం సుమారు 4 నుండి 5 రోజులు నీటిలో ఉండటం వలన ఉబ్బిపోయి గుర్తుపట్టలేని స్థితిలో కనిపించడంతో సమాచారం అందుకున్న పంచాయతీ సెక్రెటరీ తదుపరి చర్య నిమిత్తం పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు అదనపు ఎస్ ఐ నాగబిక్షం తెలిపారు. అట్టి గుర్తుతెలియని శవం యొక్క వివరాలు తెలిసినట్లయితే బూర్గంపహాడ్ పోలీస్ సెల్ నెంబర్లు 871 268 2055, 871 26 82 057 ను సంప్రదించాలని ఎస్ ఐ నాగబిక్షం తెలిపారు.

# సీఐటీయు ఆధ్వర్యంలో జ్యోతిరావ్ పూలే జయంతి



కారేపల్లి, ఏప్రిల్11(జనంసాక్షి) : మహాత్మ జ్యోతిరావు పూలే 197వ జయంతిని సిఐటియు సింగరేణి మండల కమిటీ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. భాగం రామనర్సయ్య భవన్లో జ్యోతిరావు పూలే చిత్రపటానికి హమాలీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు ఆరెల్లి శ్రీరాములు పూలమాల వేసి వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీఐటీయు మండల కన్వీనర్ కే.నరేంద్ర మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలు, మహిళల అభ్యున్నతి ఎంతో కృషి చేశారన్నారు. విద్య తో పేదరికాన్ని రూపుమాపి సమానత్వాన్ని సాధించవచ్చని నిరూపించారన్నారు. సత్యశోధక్ సమాజం సంస్థను స్థాపించి సేవా కార్యక్రమాలు నిర్వహించారన్నారు. భార్య సావిత్రిబాయికి చదువు నేర్పించి ఉపాధ్యాయురాలుగా తీర్చిదిద్దారన్నారు. బడుగు బలహీన వర్గాల కోసం పోరాడటం, సమాజ సేవ కార్యక్రమాలు చేయటమే మహాత్మ జ్యోతిరావు పూలే కిచ్చే ఘనమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో హమాలి యూనియన్ గౌరవ అధ్యక్షుడు ముక్కా సీతారాములు, నాయకులు తిరుపయ్య ,సంపత్ ,రాజు, సైదులు, రాయుడు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

# కారేపల్లి మండలంలో పోలీసుల కవాతు




కారేపల్లి, ఏప్రిల్11(జనంసాక్షి) :

పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని కారేపల్లి మండలంలోని సమస్యాత్మక గ్రామాలల్లో గురువారం పోలీసులు కవాతు( ఫ్లాగ్ మార్చ్)ను నిర్వహించారు. కారేపల్లి, గేటుకారేపల్లి, మేకలతండా, మంగలితండా గ్రామాల్లో ఫ్లాగ్ మార్చ్ను జరిపారు. కేంద్రబలగాలు, పోలీసులు ఈ ఫ్లాగ్ మార్చ్లో పాల్గొన్నారు. ఈఫ్లాగ్ మార్చ్ను సింగరేణి సిఐ తిరుపతిరెడ్డి ప్రారంభించి మాట్లాడుతూ స్వేచ్చాయుత వాతావరణంలో ఎన్నికలు జరగటమే లక్ష్యంగా పోలీస్ బలగాలతో ఫ్లాగ్ మార్చ్ చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలలో ఎలాంటి భయాందోళనలు లేకుండా ఓటు హక్కు వినియోగించుకునేలా చర్యలు చేపట్టామన్నారు. అవాంఛనీయ సంఘటనలలో పాలుపంచుకొని జీవితాలను ఆగం చేసుకోవద్దని సూచించారు. ఈకార్యక్రమంలో కారేపల్లి ఎస్సై ఎన్.రాజారామ్, ఎఎస్సై నాగరాజకుమారి తదితరులు పాల్గొన్నారు.

# మండల వ్యాప్తంగా భక్తిశ్రద్ధలతో రంజాన్ వేడుకలు..





బూర్గంపహాడ్ ఏప్రిల్ 11 (జనంసాక్షి) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండల వ్యాప్తంగా రంజాన్ పర్వదిన వేడుకలు గురువారం ముస్లింలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. రంజాన్ పర్వదినం సందర్భంగా ఉదయాన్నే ముస్లింలు మండల కేంద్రంలోని గొమ్మూరులోని ఈద్గా వద్దకు వెళ్లి ప్రత్యేక నమాజ్, ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం చిన్నా పెద్దా తేడా లేకుండా ముస్లిం సోదర, సోదరీమణులు ఒకరినొకరు ఆలింగనం చేసుకుని రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. రంజాన్ పండుగ కావడంతో ఈద్గా వద్ద పెద్దసంఖ్యలో ముస్లింలు పాల్గొన్నారు. అనంతరం ఈద్గా వద్ద నిరుపేదలకు తమకు తోచినవిధంగా కానుకలు అందించారు.

# కోటమైసమ్మ తల్లికి జలాభిషేకం

**అన్నదానంప్రారంభించిన ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య**



కారేపల్లి, ఏప్రిల్11(జనంసాక్షి): కారేపల్లి మండలం ఉసిరికాయలపల్లి శ్రీకోటమైసమ్మ తల్లి వార్షిక బ్రహ్మోత్సవాలలో రెండోవ రోజు గురువారం అమ్మవారికి జలాభిషేకం నిర్వహించారు. ఉసిరికాయలపల్లి, గ్రామస్తులు జలబిందెలతో ఊరేగింపుగా ఆలయానికి చేరుకోని ఆలయ శిఖరం పై నుండి జలాభిషేకాన్ని నిర్వహించారు. మహిళలతో సామూహిక కుకుమార్చన జరిపారు. వేదపండితులచే వేదపారాయణ, మహీవిద్యా, పారాయణ, పవిత్రాంగ హోమములు బగలాముఖి మంత్రహోమమ నిర్వహించారు.

**అన్నదానం ప్రారంభించిన ఇల్లందు ఎమ్మెల్యే**

కోటమైసమ్మ తల్లి బ్రహ్మోత్సవాలలో రెండోవ రోజు ఇల్లందుకు చెందిన ది. ఫెర్టిలైజర్, పెస్టిసైడ్స్ అండ్ సీడ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ప్రారంభించారు. అన్నదానం నిర్వహించిన అసోసియేషన్ సభ్యులను అభినందించారు. ఆంతకు ముందు ఎమ్మెల్యే ఆలయం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆలయ చైర్మన్ ట్రస్ట్ పర్సా పట్టాభిరామారావు, ఈవో కే.వేణుగోపాలచార్యులు, ప్రధాన అర్చకులు కొత్తలంక కైలాసశర్మ, ఆలయ ఇంచార్జీ మూడు మోహన్, పర్సా సాయి, ఫెర్టిలైజర్, పెస్టిసైడ్స్ అండ్ సీడ్స్అసోసియేషన్ అధ్యక్షకార్యదర్శులు ప్రొద్దుటూరు నాగేశ్వరరావు, కాటేపల్లి శ్రీనివాసరావు, జిల్లా అధ్యక్షులు నాళ్ల సోమసుందర్, ఉపాధ్యక్షులు వంకాయలపాటి రామలింగయ్య, పవన్, చెన్నూరి శ్రీనివారావు, పుల్లగండం ఉమామహేశ్వరావు, పుప్పాల ఉపేందర్, రమేష్, లోకేష్కుమార్, మెట్టెల కృష్ణ, రామలింగాచారి తదితరులు పాల్గొన్నారు.

# కోటమైసమ్మ తల్లి ఆలయంలో పూజలు చేసిన మాజీ ఎమ్మెల్యే



కారేపల్లి, ఏప్రిల్11(జనంసాక్షి): కారేపల్లి మండల పరిధిలోని ఉసిరికాయలపల్లి కోటమైసమ్మతల్లి ఆలయంలో గురువారం వైరా మాజీ ఎమ్మెల్యే లావుడ్యా రాములునాయక్ పూజలు చేశారు. ఆలయాన్ని సందర్శించిన ఆయన అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు. బ్రహోత్సవాలలో భాగంగా నిర్వహిస్తున్న హోమంలో ఆయన పాల్గన్నారు. మాజీ ఎమ్మెల్యే వెంట బీఆర్ఎస్ మాజీ మండల ప్రధాన కార్యదర్శి అజ్మీర వీరన్న, సూద డైరెక్టర్ బండారు కృష్ణ, జాలా సాంబ, గుగులోత్ హరు, భూక్యా రాంకిషోర్, ఉండం శ్రీనివాస్, బోడా హీరాలాల్ తదితరులు పాల్గొన్నారు.

# సీతారాంపురంలో చోరీ

## రూ.12 లక్షల సొత్తు అపహరణ

కారేపల్లి, ఏప్రిల్11(జనంసాక్షి): కారేపల్లి మండలం సీతారాంపురంలో బుధవారం రాత్రి చోరీ జరిగింది. సీతారాంపురంకు చెందిన సుడిగాలి విజయభాస్కర్ కుటుంబం ఇంటికి తాళం వేసి బాసర తీర్ధయాత్రకు వెళ్లారు. ఇంట్లో ఎవరు లేక పోవటంతో దొంగలు విజయభాస్కర్ ఇంటి తాళం పగులగొట్టి ఇంట్లో చొరబడి బీరువాలో ఉన్న 12 తులాల బంగారంతో పాటు రూ. 7లక్షల నగదు ఎత్తుకెళ్లినట్లు బాధుతుడు తెలిపారు. దీనికి సంబంధించి బాధితుడు కారేపల్లి పోలీసులకు పిర్యాదు చేశాడు. సంఘటన స్థలాన్ని కారేపల్లి ఎస్సై ఎన్.రాజారామ్ సందర్శించి విచారణ చేశారు.

# యాదన్న జీవితం పార్టీకి, ప్రజాసేవకే అంకితం..

## విప్లవోద్యమంలో యాదన్న చిరస్మరణీయుడు..





ఇల్లందు ఏప్రిల్ 11 (జనంసాక్షి ):
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు ప్రాంత విప్లవద్యమంలో యాదన్న చిరస్థాయిగా నిలిచిపోతాడని, విప్లవోధ్యమానికి తన జీవితాన్ని అంకితం చేసి ప్రజల మేలు కొరకు తన ప్రాణాలని తృణప్రాయంగా అర్పించాడని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కేంద్ర నాయకులు రాయల చంద్రశేఖర్, మాస్ లైన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి కెచ్చల రంగారెడ్డి, మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య,చిన్న చంద్రన్న అన్నారు. ఇల్లందు పట్టణం సంజయ్ నగర్ లో యాదన్న స్వగృహం వద్ద ఏర్పాటుచేసిన సంతాప సభ కు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర నాయకులు చంద్ర అరుణ అధ్యక్షత వహించగా వారు పాల్గొని మాట్లాడారు. సంతాప సభ ప్రారంభానికి ముందు తాత్కాలిక స్తూపం ఏర్పాటు చేసి యాదన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. యాదన్న త్యాగాన్ని కొనియాడుతూ యాదన్న స్మరిస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా జరిగిన సంతాప సభలో వారు మాట్లాడుతూ యాదన్న నాలుగు పదుల విప్లవద్యమ చరిత్రలో ఇల్లందు ప్రాంతంలో ఆదివాసులను దోపిడీ చేసే వడ్డీ వ్యాపారస్తులను, తునికాకు కాంట్రాక్టర్లను నిలదీసి ఆదివాసీలకు న్యాయం చేయాలని అనేక పోరాటాలు నిర్వహించాడని తెలిపారు. ప్రజలను తప్పుడు మార్గంలో నడిపించే సారా యజమానులకు వ్యతిరేకంగా పెద్ద పోరాటాన్ని నిర్వహించారని భూమి కోసం ప్రజలను పోరాటాల్లోకి కదిలించాడని ఇల్లందు సమగ్ర అభివృద్ధి కోసం ఆయన కృషి ఎనలేనిదని తెలిపారు. ఇల్లందు ఏజెన్సీ ప్రాంతంలో మారుమూల ప్రాంతాలకు విద్యుత్ సౌకర్యాన్ని తీసుకురావడం చెరువుకుంటలు పోసి ప్రజలకు సాగునీరు అందించిన ఘనత యాదన్నకు ఉందని అన్నారు. యాదన్న అందరితో కలివిడిగా ఉంటూ ప్రజలతో పార్టీ శ్రేణులతో హాస్యంగా చలోక్తులతో సన్నిహితంగా ఉండేవాడని యాదన్న మిలిటెన్సీ పోరాట నాయకుడిగా ఉంటూ యాదన్న మంచి రచయిత, కళాకారుడు, గాయకుడు అని కొని ఆడారు.గ్రామాలలో డప్పు,కోలాటం గొంగడి బృందాలను తయారు చేస్తూ తన ఆట,పాట,నటనతో పార్టీ శ్రేణులను,ప్రజలను ఉత్సాహపరిచేవాడని పాలకుల ప్రజా వ్యతిరేక విధానాలను నాటికలుగా మలిచి గ్రామాలలో ప్రదర్శించేవాడని తెలిపారు. దేశంలో ఫాసిస్ట్ ప్రమాదం ముంచుకొస్తున్న సందర్భంలో యాదన్న లాంటి మిలిటెన్సీ నాయకుడు,కళాకారుడు భౌతికంగా దూరం కావడం ప్రజా సంస్కృతిక ఉద్యమానికి,ప్రజా ఉద్యమాలకు తీరని లోట అని తెలిపారు. ఈ సభలో ప్రజాపంథా నాయకులతో పాటు వివిధ విప్లవ పార్టీలకు చెందిన నాయకులు,కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు. సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం జిల్లా కార్యదర్శి జి. వెంకటేశ్వర్లు,ఆవుల అశోక్, నాయిని రాజు, ఈసం శంకర్,న్యూ డెమోక్రసీ ఇల్లందు డివిజన్ కార్యదర్శి తుపాకుల నాగేశ్వరరావు,న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు రామ్ సింగ్, సీనియర్ జర్నలిస్ట్ కొత్తపల్లి వెంకన్న , న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు యల్,విశ్వనాథం,టిఆర్ఎస్ నాయకులు జనగం కోటేశ్వరరావు తదితరులు ఈ సభలో ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ప్రజాపంథా నాయకులు పూనెం కుమార్, బుర్ర వెంకన్న,పాయం వెంకన్న,బోసు, సావిత్రి అజయ్,డివిబి చారి, జరుపుల సుందర్, పి డి యస్ యూ జిల్లా కార్యదర్శి కాంపాటి పృథ్వీ తదితరులు పాల్గొన్నారు.



# ముస్లిం సోదరుడికి దుస్తులు పంపిణీ

## -పాయం అభిమాని కోనేటి వీరభద్ర చారి

ఆళ్లపల్లి ఏప్రిల్ 11 (జనం సాక్షి)
మండల పరిధిలోని మర్కోడు గ్రామపంచాయతీ లోని మసీద్ నందు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అభిమాని కోనేటి వీరభద్ర చారి రంజాన్ సందర్భంగా ముస్లిం సోదరుడు రహమత్ కు తన సొంత ఖర్చుతో దుస్తులు అందజేశాడు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత కొద్ది రోజుల క్రితం రహమత్ తల్లి చనిపోవడంతో అనాధగా ఉన్నారని, నా వంతు సహాయం రంజాన్ సందర్భంగా చేశానని తెలిపారు .అదేవిధంగా ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తేలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లిం పెద్దలు మహమ్మద్ హుస్సేన్ ,ఎస్కే రహీం, హైమద్ ,బబ్బులు, నమ్ము ,ఎస్కే కరిముల్లా, ముజీబ్,హైమాద్, రియాజ్, ఫయాజ్ ,ఆరిఫ్, ఖుద్రత్, దౌలత్ ,సోన్ లు పాల్గొన్నారు.

## ఘనంగా రంజాన్ వేడుకలు



ఆళ్లపల్లి ఏప్రిల్ 11 (జనం సాక్షి) మండల కేంద్రం తో పాటు ,మర్కోడు గ్రామాల్లో గురువారం ఘనంగా రంజాన్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లిం పెద్దలు మసీదులలో ప్రత్యేక ప్రార్ధనలు చేశారు .అనంతరం వారు మాట్లాడుతూ... 30 రోజులు ఉపవాస దీక్షలో చేసామని ,ఈద్ ముబారక్ అంటూ శుభాకాంక్షలు తెలుపుకోవడం సాంప్రదాయమని అన్నారు. కొత్త బట్టలు ధరించి అత్తర్ ,పరిమళాలలు, చేయడం సాంప్రదాయం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.

# ఈద్-ఉల్-ఫితర్ శుభాకాంక్షలు తెలిపిన మహమ్మద్ ఖాన్..

బూర్గంపహాడ్ ఏప్రిల్ 11 (జనంసాక్షి) :
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:- రంజాన్ పర్వదినం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ అధ్యక్షులు, మహబూబాబాద్ పార్లమెంట్ ఎన్నికల మైనార్టీ పరిశీలకులు మహమూద్ ఖాన్ ముస్లిం మత పెద్దలతో కలిసి బూర్గంపాహాడ్ మండలం సారపాక లో ఉన్న ఈద్గా లో ఈద్-ఉల్-ఫితర్ నమాజును పాటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పరమత సహనాన్ని, మతసామరస్యాన్ని, ఆధ్యాత్మికతను చాటే పవిత్రమైన పండుగ రంజాన్ అని ఈద్గా లో సుమారు 2000 మంది ముస్లిం సోదరులు ఈద్-ఉల్-ఫితర్ నమాజును భక్తి శ్రద్ధలతో పాటించడం జరిగిందన్నారు. అనంతరం ఒకరిని ఒకరు కలుసుకుంటూ శుభాకాంక్షలు తెలియ చేసుకోవడం జరిగిందన్నారు. ముస్లిం సోదర సోదరీమణులందరికీ ఈద్-ఉల్-ఫితర్ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మౌలానా సాదిక్, కాంగ్రెస్ పార్టీ మండల మైనార్టీ అధ్యక్షుడు మహబూబ్ అలీ, ఎక్స్ ఎంపీపీ షేక్ సైదులు, షేక్ మీరా, ఎస్ ఎన్ కే టి ట్రాన్స్పోర్ట్ షేక్ సుభాని, ఎక్స్ప్రెస్ ట్రాన్స్పోర్ట్ కాజా, మహబూబ్ ఖాన్, సయ్యద్ జలాల్, సయ్యద్ వలి, మహమ్మద్ ఖాసిం, సయ్యద్ కరీం, సయ్యద్ అహ్మద్, గౌస్, అబ్దుల్ రజాక్ భాష, అక్బర్ ముస్లిం పెద్దలు మత గురువులు తదితరులు పాల్గొన్నారు.



# రాజ్యాంగ నిర్మాత పైనే కక్ష సాధింప

## అంబేద్కర్ ని అవమానపాలు చేస్తున్న కుట్ర దారులపై కఠిన చర్యలు తీసుకోవాలి



సుజాతనగర్ (జనంసాక్షి) ఏప్రిల్ 11
సుజాతనగర్ మండల కేంద్ర సమీపంలో ఉన్న అంబేద్కర్ విగ్రహం పై కొంతమంది కుట్ర పూరిత ఆలోచనలో విగ్రహం దగ్గర ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ ల పై బురద చల్లడం మరొక ఫ్లెక్సీని చింపటం గేట్ తాళాలు పగలకొట్టడం అదేవిధంగా అంబేద్కర్ అంటే పెద్ద గొప్ప అని అవహేళన చేస్తూ విగ్రహానికి ముసుగు వేయాలని గ్రామ పంచాయతీ అధికారులను ఇబ్బందులకు గురి చేయటం అదే విధంగా ఎలక్షన్ డిపార్ట్మెంట్ వారికి పదేపదే కంప్లైంట్ చేయటం వంటి దుర్చర్యాలకు నిరసనగా ,ఆ ఆజ్ఞనులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ "ప్రముఖ అంబేద్కర్ వాది వేల్పుల భాస్కర్ ఆధ్వర్యంలో ప్రముఖ అంబేద్కర్ జాతీయ ఫెలోషిప్ అవార్డు గ్రహీత సిద్దెల రవి అధ్యక్షతన సమావేశం జరిగింది సమావేశంలో పాల్గొన్న ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సంఘాల బాధ్యులు మాట్లాడుతూ అంబేద్కర్ పై వివక్ష కనపరిస్తే ఎంతటి వారైనా చట్టపరమైన శిక్ష అనుభవించక తప్పదని ఎన్నికల నియమావళి దృష్ట్యా నిరసన కార్యక్రమాలు తాత్కాలికంగా వాయిదా వేస్తున్నామని ఆ దురంకారుల వ్యవహారశీలి పరిశీలిస్తే ఏ క్షణంలోనైనా విగ్రహంపై దాడి జరిగే అవకాశం ఉన్నదని ,మరొకమారు ఎక్కడ ఇలాంటి సంఘటనలు జరగకుండా బాధ్యులను కఠినాతి కఠినంగా శిక్షించాలని స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎం.బీ.సీ సంఘం రాష్ట్ర కార్యదర్శి కురిమిల శంకర్, ఎల్.హెచ్. పీ. ఎస్. రాష్ట్ర అధ్యక్షులు గుగులోత్ రాజేష్ నాయక్, మాదిగ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి



మోదుగు జోగారావు, తుడుందెబ్బ రాష్ట్ర కార్యదర్శి సనపా కోటేశ్వరరావు, కొమరం బుచ్చయ్య, తెలంగాణ మాదిగ దండోరా రాష్ట్ర అధ్యక్షులు పూసపాటి శ్రీనివాస్, టి హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు సలిగంటి శ్రీనివాస్ ,ప్రముఖ న్యాయవాది మారపాక రమేష్ ,బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు భూపతి శ్రీనివాస్, నాయి బ్రాహ్మణ సంఘం రాష్ట్ర కార్యదర్శి ఉబ్బనపల్లి కాశయ్య, బహుజన సంఘం ప్రముఖ సీనియర్ నాయకులు తాండ్ర వెంకటేశ్వర్లు, మాల మహానాడు ఉమ్మడి జిల్లా అధ్యక్షులు తుంపురు శివ, మైనారిటీ మహిళా సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి మీరా బాయి, టీఎంజేఏసీ అధ్యక్షులు చదలవాడ సూరి, రాజ్యాంగ హక్కుల పరిరక్షణ సంఘం జిల్లా కార్యదర్శి కనకం సూరి బాబు, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు కేసు పాక వెంకటేశ్వర్లు ,దళిత మండల నాయకులు కత్తి వెంకన్న, మురిపిటి నగేష్ , మురిపిటిమాధవరావు, ఎం.ఆర్.పీ.ఎస్. జిల్లా నాయకులు కాకటి బాబు, తడికమల్ల దిలీప్, కుంపటి నాగరాజు, బీసీ సంఘం నాయకులు బైరి సాంబయ్య, అంబేద్కర్ యువజన సంఘం తంబర్ల పుల్లారావు, ఆదివాసీ సంఘం జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, మాల మహానాడు మహిళా సంఘం రాష్ట్ర కార్యదర్శి మేదిని లక్ష్మి, గిరిజన సంఘం నాయకులు రాజేష్, వీరన్న, వేల్పుల రాజు, దంసలపూడి గాంధీ, ఈట వెంకట సాయి, గద్దల దుర్గారావు, తేలూరి ఉదయ్, కత్తి నరేష్ ,కుక్క ముడి వెంకటేశ్వర్లు, కేసు పాక పుల్లయ్య ,కత్తి నరసింహారావు, కుక్కమూడి ప్రసాద్, కేసు పాక శ్రీను, సిరిగిరి రవి, దంసలపూడి పవన్, సాత్విక్ ,జగదీష్ ,గుర్రం ఆరోగ్యం, వెంకటమ్మ, వేల్పుల కృష్ణవేణి ,తదితరులు పాల్గొన్నారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

### మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా

# నివాళులర్పించిన పిండిప్రోలు రామమూర్తి

ఖమ్మం ఆర్సీ,ఎప్రిల్11(జనంసాక్షి)
ఈరోజు శ్రీ మహాత్మ జ్యోతిరావు పూలే గారి 198వ జయంతి ఉత్సవాల సందర్భంగా ఖమ్మం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ దగ్గర ఉన్న జ్యోతిరావు పూలే మరియు శ్రీమతి సావిత్రిబాయి పూలే విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించిన అనంతరం పిండిప్రోలు రామమూర్తి అధ్యక్షులు ఖమ్మం ఉమ్మడి జిల్లా మాట్లాడుతూ మహాత్మ పూలే గారు సమ సమాజ స్థాపన కోసం బహుజనులకు రాత్రిపూట బడులు పెట్టించి విద్య నేర్పించి సామాజిక న్యాయం కోసం పోరాడిన మహోన్నత వ్యక్తి తన భార్య అయినటువంటి శ్రీమతి సావిత్రిబాయి పూలే గారికి చదువు నేర్పించి మహిళలకు వితంతువులకు చదువు చెప్పించిన మొట్టమొదటి గురువు ఆయన అడుగుజాడల్లో బహుజనులందరూ నడిచి మన హక్కుల కోసం మనం పోరాడాలి అని అన్నారు ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి చెన్నోజు పుల్లయ్య ఉద్యోగుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చంద్రకాని రమణ యాదవ్ యువజన సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు పోతగాని రమణ కుమార్ జిల్లా ప్రచార కార్యదర్శి మొరం పాపారావు బీసీ హక్కుల సాధన సమితి సీనియర్ నాయకులు సింగు నరసింహారావు బీసీ హక్కుల సాధన అధ్యక్షులు మేకల శ్రీనివాసరావు కార్యదర్శి తాటి వెంకటేశ్వర్లు యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జక్కుల ప్రకాష్ ముదిగొండ మండల అధ్యక్షులు మేక నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు



### పలు కుటుంబాలను పరామర్శించిన

# సండ్ర వెంకట వీరయ్య

సత్తుపల్లి, ఎప్రిల్11(జనంసాక్షి)
సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య గారు నియోజకవర్గంలో పర్యటించి పలు కుటుంబాలను పరామర్శించారు. కల్లూరు మండలం, తాల్లూరు వెంకటాపురం గ్రామానికి మొదుగు శ్రీను ఇటీవల మరణించిన వారి దశదిన కార్యక్రమానికి హాజరై చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. మండలంలోని నారాయణపురం గ్రామానికి చెందిన కొచ్చర్ల కోటమ్మ గారు ఇటీవల మరణించగా వారి చిత్రపటానికి నివాళులర్పించారు. సత్తుపల్లి మండలం కాకర్లపల్లి గ్రామానికి చెందిన బర్రె నాగేశ్వరావు గారు ఇటీవల మరణించగా వారి దశదిన కార్యక్రమానికి హాజరై వారి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## మతోన్మాద శక్తులకు వ్యతిరేకంగా పోరాడటామే

## జార్జ్ రెడ్డికి అర్పించే ఘన నివాళులు




ఖమ్మం అర్బన్,ఎప్రిల్11(జనంసాక్షి)
జీనా హైతో మర్నా సీఖో, కదం కదం పర్ లడ్ నా సీఖో" అంటూ నినదించి, శాస్త్రీయ భావజాలంతో మతోన్మాద చీకటిని తొలగించడానికి నిప్పురవ్వగా వెలిగిన జార్జిరెడ్డి విద్యార్థుల స్ఫూర్తి కెరటంలా నిలిచారని %ూణూఖ% రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నామాల. ఆజాద్ ఖమ్మం జిల్లా కమిటీ సమావేశంలో పాల్గొని అన్నారు..ఈ సందర్బంగా %ూణూఖ% రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నామాల ఆజాద్ పాల్గొని మాట్లాడుతూ... ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఏప్రిల్ 14, 1972న 32కత్తి పోటులతో మతోన్మాద చేతిలో జార్జ్ రెడ్డి అమరులై నేటికి 52 ఏళ్లు గడుస్తున్నా జార్జి ఇంకా మన మధ్య సజీవ జ్ఞాపకంగా, విప్లవశక్తిగా జీవిస్తున్నాడన్నారు.. ప్రజలను కుల మతాలుగా చీల్చి, కరుడుగట్టిన హిందుత్వాన్ని ప్రచారం చేయడం కోసం, విద్యా కార్పొరేటికరణ చేస్తూ , జాతీయ విద్యావిధానం అనే ముసుగు ధరించి కార్పొరేట్లకు దోచిపెట్టే విధానమే నేడు అధికారం చెలాయిస్తుండటాన్ని మనం మననం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.. అసామాన్య త్యాగాలతో జార్జి వారసత్వాన్ని కొనసాగిస్తున్న ప్రగతిశీల విప్లవ విద్యార్థి శక్తులు శాస్త్రీయ విద్యావిధానాన్ని సాధించే లక్ష్యంగా పోరాటాలు ముందుకు తీసుకు పోవడం కోసం విద్యార్థులు కంకణబద్దులు కావాలన్నారు.ప్రభుత్వ యూనివర్శిటీలను పతనం చేస్తూ ప్రభుత్వ విద్యా విధానంను ద్వంసం చేయడానికి ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. విద్యా సంస్థలలో మత, బావజలానికి కల్లోలాలకు, వ్యతిరేకంగా విద్యార్థులు జార్జ్ స్ఫూర్తితో ఉద్యమించాలని పిలుపునిచ్చారు...ఈ కార్యక్రమం లో %ూణూఖ% జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి వెంకటేష్ ఉపాధ్యక్షులు దీపిక,కిరణ్ నాయకులు సతీష్, వినయ్, చంద్ర శేఖర్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# బూర్గంపహడ్ లో మహత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతి..

బూర్గంపహాడ్ ఏప్రిల్ 11 (జనంసాక్షి) :
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:- మహనీయుల జయంతి మహోత్సవ కమిటీ ఆధ్వర్యంలో గురువారం బూర్గంపహాడ్ మండల కేంద్రం వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో అసంఘటిత రంగ కార్మికులతో మహత్మ జ్యోతి రావు పూలే 198వ జయంతి వేడుకను ఘనంగా నిర్వహించినారు. ఈ జయంతి వేడుకల్లో పలువురు కమిటీ సభ్యులు, కార్మికులు పాల్గొని పూలతో ఆయనకు ఘనమైన నివాళి అర్పించారు. అనంతరం కమిటీ కన్వీనర్ కే వి రమణ మాట్లాడుతూ మహిళా విద్యతోనే సామాజిక అభివృద్ధి సాధ్యమని తలచి శ్రీ. శ 1848లో మహారాష్ట్ర పూణేలో మొట్టమొదటి పాఠశాల నిర్మించి, ఎన్నో అవమానాలను బరించి బాలికలు, వితంతువులు, మహిళలకు తన సతీమణి సావిత్రిబాయి పూలే మరియు మిత్రుల సహకారంతో విద్యా బోధన చేశారని తెలియజేశారు. ఆనాడు సత్యశోధక్ సమాజ్ సంస్థ ఏర్పాటు ద్వారా సతీసహగమనం, వితంతువుల సాంఘిక బహిష్కరణ, బాల్యవివాహాలు, అంటరానితనం లాంటి సాంఘిక దురాచారాలను రూపుమాపటలో విశేష కృషి చేశారని వివరించారు. ఈ జయంతి వేడుకలో మహనీయుల జయంతి మహోత్సవ కమిటీ గౌరవ అధ్యక్షులు భూపల్లి నరసింహారావు, కన్వీనర్ కే వి రమణ, మంద నాగరాజు, మాజీ ఎంపీటీసీ, జర్నలిస్టు కందుకూరి శ్రీనివాస చారి , ఇసంపల్లి వెంకటేశ్వర్లు, గాడిద దామోదర్, అయ్యోరి శ్రీహరి, బండ్ల వెంకటేశ్వర్లు, కేసుపాక రాంబాబు, మందా సంపత్, కేసుపాక నరేష్, రాయల బతుకయ్య, కేసుపాక పిచ్చయ్య, తోకల రాజయ్య, బండ్ల పుల్లయ్య, తోకల దుర్గాప్రసాద్, మంద భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ వేణుగోపాల స్వామి గీతా మందిరం

### నూతన పాలకమండలి ప్రమాణ స్వీకారం..



మధిర ఆర్ సి ఏప్రిల్ 11 (జనంసాక్షి)
మధిర పట్టణం లో చెరుకుమల్లి వారి వీధిలోనున్న శ్రీ వేణుగోపాల స్వామి గీతామందిరం నూతన పాలకమండలి ప్రమాణస్వీకార కార్యక్రమం గురువారం ఉదయం గీతామందిరంలో ఘనంగా జరిగింది. మధిర వర్తకసంఘం వెంకటేశ్వరస్వామి దేవాలయం పాలకమండలి అధ్యక్షుడు వేముల తిరుపతిరావు, గీతామందిరం నూతన పాలక కమిటీతో ప్రమాణస్వీకారం చేయించారు.ముఖ్య అతిథులుగా హాజరయిన మధిర అర్బన్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మల్లాది హనుమంతరావు, ముత్తవరపు వెంకటయ్య, కపిలవాయి జగన్ మోహన్ రావు లు మాట్లాడుతూ దేవాలయ అభివృద్ధి కొరకు నూతనంగా ఏర్పడిన కమిటీ ఇతోధికంగా కృషిచేయాలని కోరుతూ నూతన కమిటీకి అభినందనలు తెలిపారు. అధ్యక్షుడు గొందేల సూర్యప్రకాశరావు, కార్యదర్శి మాణిక్యాలరావు, కోశాధికారి వేమూరి సునీల్ మాట్లాడుతూ, దాతల సహాయంతో స్వామి వార్లకు మకర తోరణాలు, గాజు గది, ఉయ్యాల మండపం తదితర ఏర్పాట్లు చేయటానికి కృషి చేస్తున్నామని తెలిపారు. గణపతి స్వామికి మకరతోరణం తన శ్రీమతి పేరిట ఏర్పాటు చేస్తానని గొందేల సూర్యప్రకాశరావు తెలిపారు. పూర్వపు పాలకమండలి అధ్యక్షుడు కర్లపూడి వాసు మాట్లాడుతూ, తన హయాం లో గీతామందిరం నిర్మాణం జరగటం అదృష్టమని, సహకరించిన దాతలకు, సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చేకూరి శేఖర్ బాబు, టిడిపి నాయకులు గద్దం రమేష్, బిఆర్ యస్ నాయకుడు కనుమూరి వెంకటేశ్వర్లు, ఈదర మోహన్ రావు,కలయిక వాకర్స్ క్లబ్ అధ్యక్షుడు ఇరుకుళ్ల బాలకోటేశ్వరరావు, %ఒ% రెడ్డి, న్యాయవాది వాసంశెట్టి కోటేశ్వరరావు, కాజా శ్రీనివాసరావు, చంద్రశేఖర్, కోనా జగదీష్, నేరెళ్ల శ్రీనివాసరావు, వంకాయలపాటి వెంకటేశ్వరరావు, రమాదేవి, వంకాయలపాటి శ్రీనివాసరావు, తెళ్ల వాసు, బ్రహ్మానందం, వేములపల్లి విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.

## నిడమానూరు వంశీ భగీరథ ప్రయత్నం

## గ్రామానికి మంచినీరు అందించటమే అతని లక్ష్యం

మధిర ఆర్సి, ఏప్రిల్ 11(జనంసాక్షి)
చిలుకూరు గ్రామంలో ఈ వేసవిలో మంచినీళ్ల లేక ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు. ట్యాంకుకు నీళ్ల అందక ఇబ్బంది పడుతున్న తరుణంలో మాజీ సర్పంచ్ మరియు కాంగ్రెస్ నాయకులు సంధ్య, నిడమానూరు వంశీ లు గ్రామంలోని మంచినీటి ఎద్దడి నివారించడానికి మూడుసార్లు బోర్ వేసిన నీళ్లు పడలేదు. అయినా డబ్బుకు వెరవకుండా మరో ప్రయత్నం చేయగా నాలుగోసారి బోరు బోరుపడి నీళ్లు వచ్చినాయి. దీనితో గ్రామస్తుల్లో ఆనందం వెల్లివిరిసింది. వంశి భగీరథ ప్రయత్నంతో చిలుకూరుకు మంచినీరు లభించింది. దీనితో గ్రామస్తులు నిడమానూరు వంశీని అభినందించారుసుమారు వందల మీటర్ల పొడుగు పైప్ లైన్లు వేసి మంచినీరు అందించి వేసవికాలంలో తాగునీటి ఎద్దడి లేకుండా చేసిన ఘనత కాంగ్రెస్ నాయకులు వంశీ దే.గత పది రోజులుగా మంచినీటి సరఫరా లేక ఇబ్బంది పడుతున్న చిలుకూరు ప్రజలకు భగీరథ ప్రయత్నం చేసి మంచినీళ్లు అందించిన వంశీని మిగతా గ్రామాల ప్రజలు అభినందిస్తున్నారు.





## మతసామరస్యానికి ప్రతీక రంజాన్ పండుగ

### మున్సిపల్ చైర్మన్ :కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి

చిట్యాల ఏప్రిల్ 11 ( జనం సాక్షి):
చిట్యాల మున్సిపాలిటి పరిధిలోని పాత శివనేని గూడెం రోడ్ లో గల ఈద్గా వద్ద రంజాన్ పర్వదినం సందర్భంగా మైనార్టీ సోదరులకు రంజాన్ (ఈద్ ముబారక్ ) శుభాకాంక్షలు తెలియజేసిన మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకట్ రెడ్డి అనంతరం మాట్లాడుతూ అన్ని సేవలకు మించి మానవ సేవ అత్యున్నతమైనదని చాటి చెప్పే రంజాన్ పండుగ లౌకిక వాదానికి, మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందని ఆయన అన్నారు. గంగా జమునా తెహజీబ్‌కు తెలంగాణ రాష్ట్రం ప్రతీకగా నిలిచిందన్నారు. ఈద్- ఉల్- ఫితర్ వేడుకలను రాష్ట్రంలోని ముస్లింలందరూ ఆనందంగా జరుపుకొని అల్లా దీవెనలను అందుకోవాలని ఆకాంక్షించారు. నెల రోజుల పాటు కఠిన ఉపవాస దీక్షల అనంతరం జరుపుకునే రంజాన్ పండుగను ముస్లింలు తమ కుటుంబ సభ్యులు, బంధు మిత్రులందరితో ఇంటిల్లిపాది సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు బెల్లి సత్తయ్య,రేముడాల కోనేటి కృష్ణ గంట శ్రీనివాస్ రెడ్డి జమాల్ల శ్రీనివాస్ రెడ్డి మైనార్టీ నాయకులు ఎండి ఇబ్రహీం, ఎండి ముబిన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## కొండమల్లేపల్లిలో భక్తిశ్రద్ధలతో
# ఘనంగా రంజాన్ వేడుకలు

### ఎండి నజీర్ మౌలాన

కొండమల్లేపల్లి ఏప్రిల్ 11 జనం సాక్షి :
కొండమల్లేపల్లి పట్టణం తోపాటు గుమ్మడవల్లి పరిసర ప్రాంత గ్రామాల ముస్లిం సోదరులు గురువారం రంజాన్ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు నెల రోజుల పాటు సాగిన పవిత్ర రంజాన్ మాసం తర్వాత బుధవారం సాయంత్రం నెల వంక కనిపించింది కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని ఈద్గాలో ముస్లిం సోదరులు కొత్త బట్టలు ధరించి, సువాసనలతో ఈద్ ఉల్ ఫితర్ రంజాన్ ప్రత్యేక నమాజ్ చేశారు ఒకరినొకరు ఆలింగనం చేసుకుని రంజాన్ శుభాకాంక్షలు చెప్పుకున్నారు ఈద్ ఉల్ ఫితర్ వేడుకల్లో చిన్నారులు, యువకులు, వృద్ధులు వందాలాదిగా ఈద్గాకు తరలివచ్చి ప్రత్యేక సామూహిక ప్రార్థనలు నిర్వహించారు ఈ సందర్బంగా ముస్లింల మత గురువు ముహమ్మద్ నజీర్ మౌలానా ఖాస్మి మాట్లాడుతూ పవిత్ర రంజాన్ విశిష్టతను తెలియజేయడంతో పాటు ప్రతి ఒక్కరూ సేవ, సహాయం, ధాతృత్వం, ధార్మిక చింతన కలిగి ఉండాలని ఉపదేశం ఇచ్చారు ఆధ్యాత్మికంగా ఎంతో ప్రాముఖ్యత ఉన్న రంజాన్ మాసం ప్రత్యేక ప్రార్థనలు, కఠిన ఉపవాస దీక్షలు, దానధర్మాలు, ఆధ్యాత్మిక సందేశాలతో సాగిందని చెప్పారు పవిత్ర రంజాన్ ప్రార్థనలతో అల్లా దీవెనలు పొందాలని వారి ప్రసంగంలో తెలిపారు రంజాన్ మాసం క్రమశిక్షణతో కూడిన జీవనశ్కైలి, ఆధ్యాత్మికతను పెంపొందిస్తుందన్నారు సామరస్యానికి, సౌభ్రాతృత్వానికి రంజాన్ దాతృత్వం, సోదరభావం, దయ, ప్రేమ, శాంతికి ప్రతీకని తెలిపారు ముహమ్మద్ ప్రవక్త గారు సూచించిన విధంగా సర్వ మానవులు సాధారణ జీవితం గడపాలన్నారు ముహమ్మద్ ప్రవక్త గారు సకలచరాచర జీవులపై ఎంతో దయతో ప్రేమతో చూసేవారని తెలివైన మానవులు కూడా ప్రతి క్షణం మానవ జన్మను ఎంతో అదృష్టంగా భావిస్తూ గడపాలన్నారు రంజాన్ ప్రత్యేక ప్రార్థనల అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకుంటూ రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు రంజాన్ ప్రత్యేక ప్రార్థనల కోసం ఈద్గాలో ఎస్ఐ రామ్మూర్తి ఆధ్వర్యంలో పోలీసులు పట్టిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో పట్టణ ముస్లిం సోదరుల తోపాటు పరిసర ప్రాంత గ్రామాల ముస్లిం సోదరులు పాల్గొన్నారు.






# భక్తి శ్రద్ధలతో రంజాన్ వేడుకలు

**ఈద్ ముబారక్ తెలుపుతూ హిందూ ముస్లిం భాయి భాయి అని మత సామరస్యాన్ని చాటిన పట్టణ వాసులు**

**పటిష్ట బందోబస్తు చేసిన పోలీసు శాఖకి, సహకరించిన మున్సిపల్ శాఖకి కృతజ్ఞతలు తెలిపిన సయ్యద్ అజీముద్దీన్ అధ్యక్షులు ఈద్గా కమిటీ**

దేవరకొండ జనం సాక్షి ఏప్రిల్ 11
పవిత్ర రంజాన్ పండుగను ముస్లింలు గురువారం భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. రంజాన్ వేడుకలు ఆనందాలను పంచాయి. బుధవారం రాత్రి నెలవంక కనిపించడంతో గురువారం ముస్లింలు రంజాన్ వేడుకలను సాంప్రదాయ పద్ధతిలో ఘనంగా జరుపుకున్నారు. పిల్లలు,పెద్దలు ఒకరినొకరు ఆ లింగనం చేసుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. నూతన వస్త్రాలు ధరించి, పిండి వంటలు చేసి బంధువులు ఒకరినొకరు ఇచ్చిపుచ్చుకున్నారు.పట్టణంలో ముస్లింలు అధికంగా నివసించే కొన్ని కాలనీలో పండుగ వాతావరణం కనిపించింది. స్థానిక ఈద్గా ఆవరణలో ఈద్-ఉల్-ఫితర్ ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి. దేవరకొండ పట్టణానికి చెందిన ముస్లిం మత పెద్ద మొహమ్మద్ ముఫ్తి జావేద్ హుస్సేన్ ఖాస్మి ఆధ్యాత్మిక ప్రాంగణం చేస్తూ ఇస్లాం మతం గురించి ప్రబోధించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తోటి మానవులు పడే ఆకలి బాధలు తెలుసుకునేందుకు నెలరోజులపాటు ఆచరించిన ఉపవాస దీక్షలు ఉపకరిస్తాయని అన్నారు. కూలీ వాని చెమట ఆరకముందే అతని వేతనం అతనికి చెల్లించి వేయాలని ఇది ఇస్లాం ధర్మమని అన్నారు.పండుగ ప్రత్యేకత మతసామరస్యం ప్రేమ కరుణ దానం వండి గుణాలపై వివరించి నమాజ్ చేశారు. దానధర్మాలను పంచటంతో పాటు కులమతాలకు అతీతంగా హిందూ ముస్లిం భాయి భాయి అనే సంకల్పంతో ఒకరినొకరు ఆ లింగనం చేసుకొని ఈద్ ముబారక్ మతసామరస్యాన్ని చాటారు.ప్రార్థనలు అనంతరం స్మశాన వాటికలో పూర్వీకుల సమాధుల వద్ద పుష్ప గుచ్చలు ఉంచి నివాళులు అర్పించి వారి స్మరించుకున్నారు. రంజాన్ పండుగ పురస్కరించుకొని దేవరకొండ పట్టణంలో ఈద్గా వద్ద పరిసరాలను పార్కింగ్ ట్రాఫిక్ లపై పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసిన పోలీసు శాఖ వారికి కమిటీ తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈద్గా కమిటీ అధ్యక్షులు సయ్యద్ అజిమోద్దీన్, ఎంపీపీ నల్లగాసు జాన్ యాదవ్,మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ, వైస్ చైర్మన్ మొహమ్మద్ రహత్ అలీ, పిఎసిఎస్ చైర్మన్ జాలే నరసింహారెడ్డి,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మొహమ్మద్ యూనుస్, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పళ్ళ నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ ఆదర్శ పాఠశాలల పనులు పూర్తి చేయాలి

### ప్రభుత్వ బడుల బలోపేతానికి అమ్మ ఆదర్శ కమిటీలు -జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు




సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):
అమ్మ ఆదర్శ పాఠశాలల్లో చేపట్టాల్సిన మరమ్మత్తు పనులను క్షేత్రస్థాయిలో గుర్తించి పనులు మొదలుపెట్టాలని కలెక్టర్ ఎస్.వెంకట్రావు ఆదేశించారు.అమ్మ ఆదర్శ పాఠశాలల్లో భాగంగా సూర్యాపేట పట్టణంలోని జడ్పీ గర్ల్స్ హైస్కూల్ లో జరుగుతున్న అమ్మ ఆదర్శ పాఠశాల పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లడుతూ అమ్మ ఆదర్శ పాఠశాలల కింద ఎంపిక చేసిన స్కూళ్లలో విద్యుత్, తాగునీటి సరఫరా, టాయిలెట్ల మరమ్మత్తు ఇతర చేపట్టాల్సిన పనులను కమిటీ సభ్యులు, స్కూల్ హెచ్ఎం,ఇతర అధికారులు కలిసి పరిశీలించాలని సూచించారు.ఆయా పనులను స్కూల్స్ ప్రారంభమయ్యే లోగా పూర్తి చేయాలని ఆదేశించారు.పనులపై ప్రతి వారం సమీక్ష సమావేశం నిర్వహిస్తామని తెలిపారు.కమిటీల ఆధ్వర్యంలో పాఠశాలలో తాగునీరు,తరగతి గదుల్లో చిన్న చిన్న మరమ్మతులు, టాయిలెట్లు, విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు తదితర సమస్యలను గుర్తించి పనులు పూర్తి చేయాలని సూచించారు. ప్రతి పని ఎప్పుడు మొదలు పెడతారు ఎప్పటికీ పూర్తి అవుతుందో ఖచ్చితమైన ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. మే 31 లోగా మంజూరైన ప్రతి పనిని పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస్, మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారి ప్రసాద్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలలో అన్ని వసతులు కల్పించాలి -జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు



సూర్యాపేట (జనంసాక్షి):కొనుగోలు కేంద్రాలలో రైతులకు అన్ని వసతులు కల్పించాలని జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు అన్నారు.గురువారం వెబ్ ఎక్స్ కాన్ఫరెన్స్ ద్వారా ధాన్యం కొనుగోలు కేంద్రాలపై జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లత, డిఆర్డిఏ పిడి, డిఎస్ఓ, డిఎం అగ్రికల్చరల్, పౌరసరఫరాలు, డిస్టిక్ కోపరేటివ్ ఆఫీస్ ,పిడి మెప్మా ,ఏపీఎంలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ధాన్యం కొనుగోలు కేంద్రాలలో తప్పనిసరిగా టార్పాలిన్, మార్చరైజింగ్ మీటర్, కాంటాలు ఉండాలని అన్నారు.ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఎటువంటి లోటు పాట్లు ఉండకూడదన్నారు. రైతులు తీసుకువచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి రైస్ మిల్లులకు రవాణా చేయాలని ఆదేశించారు.అకాల వర్షాలు వచ్చే అవకాశాలు ఉన్నందున తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా ఆదేశాలు జారీ చేశారు. మిల్లులకు కేటాయించిన ధాన్యం కంటే అధికంగా పంపినచో సెంట్రల్ ఇన్చార్జి పై కఠిన చర్యలు తీసుకోబడతాయని తెలిపారు.అధికారులు రైస్ మిల్లులను తనిఖీలు చేయాలని, వ్యవసాయ విస్తరణ అధికారులు కొనుగోలు కేంద్రాల నాణ్యతను పరిశీలించి రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు.కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని పేర్కొన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డీఆర్డిఏ పిడి మధుసూదన్ రాజు, జడ్పి సిఈఓ వివి.అప్పారావు, పౌర సరఫరాల అధికారి మేహన్ బాబు, డియస్ఓ పద్మ, ఏపీఎంలు ,అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.